www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023
4
చిత్తూరు

పంట పొలాల్లో విద్యుత్ తీగలు ఏర్పాటుచేస్తే చర్యలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పంట పొలాలలో విద్యుత్ తీగలు అమర్చిన, వాటి వలన ఎవరై నా గాయపడిన లేదా మరణించిన అమర్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటా మని, రౌడీషీట్స్ తెరవబడుతుందని చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఆదేశానుసారం చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి పంట పొలాలలో విద్యుత్‌తీగలు అమరుస్తున్న వారికి కొన్ని హెచ్చరికలు జారిచేసారు. ఈ మధ్య కాలంలో చిత్తూరు జిల్లాలో కొంత మంది వేటగాళ్ళు పంట పొలాలలో అడవి పందులను, ఇతర అడవి జంతువులను వేటాడడానికి విద్యుత్ తీగలను అమరుస్తున్నారు. దాని వలన రాత్రి సమయంలో పంట పొలాలకు వెళ్ళే రైతులు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి అకాల మరణం చెందుతున్నారని తెలిపారు. ఎవరైనా విద్యుత్ తీగలు అమరిస్తే పంట పొలాలకు ఇరువైపులా రాత్రి సమయంలో కనబడే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

మోదీని గద్దెదించి.. దేశాన్ని రక్షించుకుందాం..!

అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నేతలు వాడ గంగరాజు, నాగరాజు

బస్టాప్ కూడలిలో సిపిఎం, సిపిఐ నేతల ర్యాలీ

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: ప్రధానమంత్రి నరేంద్రమోదీని గద్దె దించి.. దేశాన్ని రక్షించుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్య దర్శి నాగరాజు కోరారు. సిపిఎం, సిపిఐ ఆధ్వ ర్యంలో జరుగుతున్న ప్రచారభేరి సోమవారం గం గాధర నెల్లూరు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మనభారత రాజ్యాం గాన్ని లౌకికతత్వాన్ని విధ్వంసం చేయడం జరుగు తుందని అన్నారు. కార్పొరేటర్ల దేశంగా మార్చ డం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారి ని నిర్బంధాలు, కేసులు నమోదు చేయడం నిర్బం ధించడం చేస్తున్నారని చెప్పారు. భారతదేశ సంప దను కార్పొరేటర్ ఆదానికి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లోకి నెట్టేశారని తెలిపారు. ధనిక దేశంలో ప్రజలను పేదవారిగా మార్చిన ఘనత బిజేపికే దక్కిందన్నారు. కోట్లాదిమంది ప్రజలు పెరుగుతు న్న ధరలు భరించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందు ల్లోకి వెళుతున్నారని, మోడీ అనుసరిస్తున్న నియం తత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న సీపీఐ, సిపిఎం చేసే ఈకార్య క్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఇంటింటి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. నిత్యావసర ధరలు ఆకా శాన్ని అంటుతున్నాయని వాటి కోసం మీరు చేస్తు న్న కార్యక్రమం అభినందనీయమని ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మార్కొండయ్య, రఘు, జయరాం, సిపిఎం నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

జాబ్ కార్డులున్న అందరికీ
తప్పనిసరిగా పని కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జాబ్ కార్డులు ఉన్న ప్రతిఒక్కరినీ ఉపాధి హామీ పనులలో భాగస్వా మ్యం చేసి కనీస వేతనం రూ.272లకు తక్కువ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మో హన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డ్వామా సిబ్బందితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చే నివేదిక లను ఆధారంగా చేసుకుని ఏఏ పనులు ఏప్రదేశా లలో కల్పించాలో నిర్ణయించి పనులు చేయించా లన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు 88లక్షల పనిదినాలను చేరుకోవడానికి అంచెల వారీగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ మూడు నెలలలో 44 లక్షలకు తక్కువ కాకుం డా చూడాలని, ఇందులో నెలకు 13 లక్షలు పనిదినాలను కల్పించే విధంగా ఉండాలన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలి పారు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చే నివేదికల ప్రకారం నీటి మట్టంను పెంచేందుకు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి గంగాభవాని, డిడి గ్రౌండ్ వాటర్ గోవర్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఇతర ఏపీడీలు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్షిస్తున్న కలెక్టర్

పంట పొలాలపై గజదాడులు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పెద్దఉప్పర పల్లి పంచాయతీ పరిధిలోని అటవీ సమీప పంట పొలాలపై ఏనుగుల మంద ఆదివారం రాత్రి దాడి చేయడంతో అరటి, టమోటా, వరి, రాగి సాగుచేసిన రైతులు పంటనష్టం జరిగి ఆర్థికంగా నష్టపోయామని ఆవేదన చెందుతున్నారు. ఏను గుల మందలు పంట పొలాలపై దాడిచేసి తీవ్రం గా నష్టం కలిగిస్తుండటంతో ఈప్రాంత రైతులు పంట పొలాలను బీడు భూములుగా మార్చి పంటలు పండించేందుకు ఆసక్తి చూపించ దం లేదు. పత్రపల్లి, రాంపల్లి, అన్నె మ్మగారిపల్లి, బోన మంద, పేటూ రు, పెద్దఉప్పరపల్లి ప్రాంతాల పరిధిలోని పంట పొలాలపై ఏనుగుల మందలు నిత్యం రాత్రివేళల్లో దాడులు చేస్తూ అప్పులు చేసి ఆరుగాలం కష్టిం చి పండించిన పంటలు తీరా చేతికొచ్చే సమయానికి పంటలను నాశనం చేస్తుండడంతో రైతులు అటు ఆర్థికంగాను ఇటు చేతికొచ్చిన పంటలు ఇంటికి చేర్చుకోలేక నష్ట పోతున్నారు. పట్టపల్లికి చెందిన శివారెడ్డి అనే రైతుకు చెందిన టమోటా, అరటి, రాగి పంట లను పూర్తిగా ధ్వంసం చేసి నష్టం కలిగించాయి. పెద్ద ఉప్పరపల్లికు చెందిన రఘు అనే రైతుకు చెందిన అరటి, టమోటా, వరి పంటలను తొక్కి నాశనం చేశాయి. అంతేకాకుం డా బిందుసేద్యా నికి ఉపయోగించే పరికరాలు పైపులు పెరికివేసి తొక్కి వేశాయి. బోరు మోటారుకు అమర్చిన స్టాటరు కూడా విరిచి వేయడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు. అటవీ శాఖ అధికారులు కంటి తుడుపుగా సమాచారం ఇచ్చిన వెంటనే రావడం పరిశీలించడం నివేదికలు సిద్ధం చేయడం, రైతు లకు నష్టపరిహారం అందించడం తప్ప పూర్తి స్థాయిలో ఏనుగుల మంద నుండి రైతులకు పంటలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ ప్రాంత రైతులు ప్రజలు కోరుతున్నారు. పంట పొలాలపై ఏనుగుల దాడులు ఇలాగే కొనసాగితే వందల ఎకరాలు బీడు భూములుగా మారే అవకాశం ఉంది.

అరటి చెట్లను ధ్వంసం చేసిన ఏనుగులు

ఏనుగుల దాడిలో నాశనమైన రైతు రఘుకు చెందిన టమోటా పంట

ప్రజాసమస్యలకు పరిష్కార వేదికగా 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరు: స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్య లను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి రిషాంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పిని, అడిషనల్ ఎస్పీ ఎస్ఐబి శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 21 ఫిర్యాదులు అందగా, వాటిలో చీటింగ్ 1, కుటుం తగాదాలు 4, వేధింపులు 7, ఆస్తి తగాదాలు 9 ఉన్నాయి.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ

వినతులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలి: కమిషనర్ అరుణ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమం లో అందే ఫిర్యాదులు, వినతులను పూర్తిస్థాయి లో పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వ హించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి అందిన వినతు లపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో విచారించారు. క్షేత్రస్థాయిలో విచారించి సమ స్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. ఏవారం అందిన వినతులను అదేవారం పూర్తిస్థాయిలో పరిష్కరించి ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 2, టౌన్ ప్లానింగ్ 2, ప్రజారోగ్య విభాగం 2, రెవెన్యూ సెక్షన్ 1 చొప్పున మొత్తం 7 వినతులు అందాయి. ఈకార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

డ్వాక్రా సంఘాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లాలోని స్వయం సహాయక సంఘాలు మండలానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కచ్చితంగా చేపట్టాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. సోమవారం చిత్తూరులోని జి ల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక యాక్టి విటీని గుర్తించి సక్రమంగా జరిగేలా చూడాల న్నారు. స్థానికంగా ఉన్న వనరులు గుర్తించి స్వ యం సహాయక సంఘాలు వాటిని సద్విని యోగం చేసుకొని లాభాలు ఆర్జించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నా రు. జిల్లాలో మండలం వారీగా దొరికే పంట ఉత్పత్తులు, చిరుధాన్యాలు, మిరపకాయలు, చిం తపండు టెంకాయ లాంటి వాటిని జిల్లా సమాఖ్య కొనుగోలు చేస్తున్నారు. వీటిపై సంఘాలు దష్టి పెట్టాలన్నారు. కోడి పిల్లలు కూడా గ్రామాల నుంచి జిల్లా సమాఖ్య కొనుగోలు చేస్తుందన్నారు. ఈ మార్కెటింగ్ సౌకర్యాన్ని సంఘసభ్యులందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మండల సమాఖ్యలో లాభాల బాటలోసాగే విధం గా కార్యక్రమాలను కొనసాగించాలని అన్నారు. జిల్లా ఆరోగ్య అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతు న్నాయని ఎండల్లో ఎక్కువగా తిరిగితే వడదెబ్బ భారిన పడే అవకాశం ఉందన్నారు. వీలైనంత వరకు పనులను ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో బాల్యవి వాహాలపై అవగాహన కల్పించి బాల్యవివాహాల నివారణకు సంఘాల సభ్యులు చొరవ చూపాలని దీనిపై గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో ఐబీడీపీ వెంకటేష్, డిపిఎం పట్టాభి రెడ్డి, బ్యాంకు లింకేజీ డిపిఎం నాగేశ్వరరావు, మార్కెటింగ్ డిపిఎం మధు, సూరి, జిల్లా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా సమైక్య సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్డిఎ పిడి తులసి

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సర్పంచ్, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని జెడ్‌పి ఛైర్మన్

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సభలో మాట్లాడుతున్న కలెక్టర్

సర్పంచులకు అవార్డుల ప్రదానం చేస్తున్న జిల్లా కలెక్టర్

గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. ఏప్రిల్ 24 సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలోని డాక్టర్ వైఎస్ఆర్ సభావేదికలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ విచ్చేయగా జెడ్‌పి వైస్‌ఛైర్మన్లు ధనుంజయరెడ్డి, రమ్య, జెడ్‌పి సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డీపీఓ లక్ష్మీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ శంకర్ బాబు, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, మహిళా సంక్షేమ స్థాయి సంఘం ఛైర్‌పర్సన్ భారతి, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్‌లోని రేవా గ్రామ పంచాయతీలో జరిగే వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో వీక్షించే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లాస్థాయిలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ... గ్రామాల సమగ్ర అభివద్ధికి ప్రభుత్వం కషిచేస్తున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నిధులతో గ్రామాలను అభివద్ధిపథంలో తీసుకెళ్లేందుకు సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపిటిసిలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వ ఆశయాల మేరకు సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు పనిచేయాలన్నారు. పంచాయతీ రాజ్ మంత్రిగా గతంలో ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈశాఖ పరిధిలో సమూల సంస్కరణలు తీసుకొనిరావడం జరిగిందని, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటికే తీసుకుని వెళ్ళే విధంగా ప్రభుత్వం చేయడం జరిగిందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పదోన్నతులు పొందని ఎంపిడిఓలకు పదోన్నతులు కల్పించారని అన్నారు. సంక్షేమపథకాలు అర్హులకు అందించేందుకు అందరూ కలసి పని చేద్దామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభతరం చేసేందుకు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం తీసుకుని రావడం జరిగిందని, ఈ వ్యవస్థ ద్వారా దాదాపు 12 శాఖలకు చెందిన సిబ్బంది నియామకం, తద్వారా క్షేత్రస్థాయి లో అన్ని పథకాలు అమలుతీరును పర్యవేక్షించడం జరుగు తున్నదని, దీనితో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కషి చేస్తున్నామన్నారు. ఈ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజ లకు అవసరమైన సేవలను గ్రామస్థాయిలోనే పొందడంతో పాటు విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సత్వరమే అందించేందుకు అవకాశం ఉందని అన్నా రు. పంచాయతీరాజ్ శాఖకు అనుసంధానంగా సచివాలయా లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేడుకలను పురస్కరించుకుని వివిధ విభాగాలలో ఉత్తమప్రతిభ కనపరచిన పంచాయతీల సర్పంచులకు జెడ్‌పి ఛైర్మన్, కలెక్టర్ అవార్డ్‌లను ప్రధానం చేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం జడ్పీ ఛైర్మన్‌ను, జిల్లా కలెక్టర్‌ను సన్మానించి సత్కరించారు.

ఐరాల: ఎం పైపల్లి గ్రామ సచివాలయం వద్ద సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను స్థానిక స ర్పంచ్ జమున అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి, డిడిఒ ప్రమీల, పంచాయతీ కార్య దర్శి ప్రసాద్, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నగరి : గ్రామాభివద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ భార్గవి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం వెలుగు కార్యాలయంలో ఆమె నిర్వహించారు.

ఈ సందర్భంగా తమ పని తీరుతో సర్పంచ్‌లలో ముం దువరుసలో నిలిచిన వేలా వడి సర్పంచ్ చంద్రకళ, మూలనత్తం సర్పంచ్ ఆదె మ్మ, మిట్ట పాళెం సర్పంచ్ పీతాంబరం, అడవికొత్తూరు సర్పంచ్ రోశమ్మ లకు మండల స్థాయి ఉత్తమ సర్పంచ్ అవార్డులను అందజేశారు. ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో శేషగిరి రావు, వైస్‌ఎంపీపీ కన్నియప్ప, కోఆ ప్షన్ సభ్యులు దస్తగిరి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సోమల: మండలంలోని రామిరెడ్డివారిపల్లి పంచా యతీ సర్పంచ్ శ్రీదేవి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ పంచా యతీ పురస్కారాన్ని పిల్లల స్నేహపూర్వక విభాగంలో సోమ వారం చిత్తూరులో అందుకున్నారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల మేజర్ పంచాయతి సర్పంచ్ ఆర్.ఇబ్రహీం ఖాన్ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా చిత్తూరు జడ్పీ మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జడ్పీ ఛైర్మన్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ పురష్కారంను అందుకున్నారు.

పుంగనూరు: మండలంలో ఉత్తమ సర్పంచిగా ఏతూరు పంచా యతీకి చెందిన జయప్రదకు కలెక్టర్ జడ్పీ ఛైర్మన్ చేతుల మీదు గా అవార్డులు అందుకోవడం జరిగింది. జాతీయ పంచాయతీరా జ్ దినోత్సవం సందర్భం గా కలెక్టర్ షన్మోహన్, జడ్పీ ఛైర్మన్ చేతుల మీదుగా సోమ వారం అవార్డును అందుకుంది. మండలా నికి ఏతూరు మాగండ్లపల్లి పంచాయతీలు ఉత్తమ సర్పంచు లుగా ఎన్నిక య్యారు.

బంగారుపాళ్యం: పంచాయ తీలలో మౌలిక వసతులు కల్పించాలని వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి అన్నారు. సోమ వారం మండల కార్యాల యంలో జాతీయ పంచాయ తీరాజ్ దినోత్సవ కార్యక్ర మం ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరి గింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండ లంలో జిల్లేడుపల్లి వెలుతురు చేను తగ్గువారిపల్లి పంచాయ తీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయని అన్నారు. సర్పంచులకు భారతి సుబ్రహ్మణ్యం వాణి ప్రియా కు సన్మాన కార్యక్రమం జరిగింది.

గంగవరం: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ రంగాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు పొందిన వారిలో గుండుగల్లు, మామాడుగు, దండపల్లి, గంగ్రాజుపల్లి పంచాయతీలు మండల స్థాయిలో అవార్డులు సాధించాయి. జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు సాధించిన గంగవరం, కొత్తపల్లి పంచాయ తీల సర్పంచ్ లను ఈ సమావేశంలో అభినందించారు.

పుంగనూరు: గ్రామీణ సమాజ రూపురేఖలు మార్చడానికి పంచాయతీరాజ్ వ్యవస్థ దోహదపడుతుందని మండల అధ్యక్షుడు అక్కిసాని భాస్కర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎఎంసి ఛైర్మన్ కోటగడ్డ అమరనాథ్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వరి, ఆర్టీసీమజ్దూర్ యూనియన్ నాయకుడు జయరామిరెడ్డి, పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ ఉత్త మ పంచాయతీగా కలెక్టర్ మోహన, జడ్పిటిసి ఛైర్మన్ చేతుల మీదుగా కొత్తపల్లి డివి డిల్లయ్య నీటి సమద్ధి కలిగిన పంచాయ తీ విభాగంలో జిల్లాస్థాయి ఉత్తమ పంచాయతీగా పురస్కారం 2023 ఉత్తమ ప్రశంస పత్రాన్ని సోమవారం అందుకున్నారు.

యాదమరి: మండలంలో జాతీయస్థాయి పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీలను ఎన్నుకోవ దం జరిగింది. పంచాయతీలలో ప్రథమంగా ఓటివారిపల్లి సర్పంచ్ పత్తిపాటి భగవతి రాజేంద్రనాయుడు మండల పరిష త్ కార్యాలయంలో సోమవారం సన్మానించారు.

కార్వేటినగరం: జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీగా డీఎం పురం ఎంపికైనట్లు మాజీ ఏఎంసీ ఛైర్మన్ క్రిష్ణయాదవ్ తెలిపారు. సోమవారం మాజీ ఏఎంసీ ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా డీఎంపురం సర్పంచ్ తులసి జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నారని తెలిపారు.

పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

గంగాధర నెల్లూరు: పంచాయతీరాజ్ వ్యవస్థతోనే గ్రామాభివృద్ధి జరిగిందని ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీపీ అనిత, జడ్పిటిసి లక్ష్మి ప్రియ అన్నారు. గంగాధర నెల్లూ రు ఎంపీడీఓ కార్యాల యం లో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని అధికారులు కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం గంగాధరనెల్లూరు, బుక్కాపట్నం, ఆత్మకూరు సర్పంచులు సుబ్రమణ్యం, ముని రాజారెడ్డి, జయచంద్రా రెడ్డిలకు మండల ఉత్తమ సర్పంచులుగా అధికారులు నేతలు కలిసి సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు.

పెద్దపంజాణి: సోమవారం 30వ వార్షిక పంచాయతీ రాజ్ దివాస్ వేడుకలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

ప్రజా ప్రతి నిధులు, అధికారులు సమ క్షంలో ఎంపీడీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన అమ్మరాజు పల్లి ఏఎన్ఎం హరిప్రియ, కానిస్టే బుల్ వెంకటరెడ్డి, తుర్లపల్లి పారిశుధ్య కార్మికుడు జె.వెంక టప్పను ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ కేటగిరిలో ఉత్తమ సేవలు కనపర్చిన పంచాయితీ సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

పులిచెర్ల: గ్రామాల అభివద్ధితోనే దేశాభివద్ధి సాధ్యమని ఎంపీడీవో సుగుణమ్మ తెలిపారు. పులిచెర్ల ఎంపీడీవో కార్యాల యంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సిద్ధరామయ్య, ఏపీఓ షౌకత్ అలీ, జేఈ కష్ణయ్య పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సో మవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివద్ధి అధి కారి సుధాకర్ రావు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రా న్ని సంతబయలు సర్పంచ్ రాజేశ్వరీ పెద్దారెడ్డి అందుకు న్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించారు.

అవార్డు రావడం సంతోషంగా ఉంది

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మా పంచాయతీ కి అవార్డు రావడం సంతోషంగా ఉంది. ఈ అవార్డుతో మరింత ఉత్సాహంతో పంచా యతీ అభివద్ధికి కషి చేస్తాం. ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కషి చేస్తాను **- వై.కళావతి, సర్పంచ్, యర్రావారి పాలెం**

బాధ్యతను మరింత పెంచింది

మా పంచాయతీకి వాటర్ సఫీషియెంట్ పంచాయతీగా అవార్డు రావడం జరిగింది. ఇంతవరకు తాగునీటి సమస్య లేదు, పారిశుధ్య నిర్వహణ పక్కాగా పాటిస్తున్నాము. తడి చెత్త, పొడి చెత్త విడివిడిగా సేకరిస్తూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించడం జరుగుతోంది. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగింది. పంచాయతీ అభివద్ధికి మరింత కషి చేస్తాను **- మహేష్, సర్పంచ్, ఎస్ఆర్ పురం, పాలసముద్రం మండలం**

అవార్డు రావడం ఆనందం

క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీగా అవార్డు రావ దం ఆనందంగా ఉంది. పంచాయతీ అభివద్ధికి ఏడు లక్ష లతో సిసి రోడ్లు వేయడం జరిగింది. తాగునీటి సమస్య లేకుండా జల్‌జీవన్ మిషన్ కింద 5బోర్లు వేయ దం జరిగింది. అంతేకాకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయడం జరుగుతున్నది **- అరుణ, సర్పంచ్, రాయల్‌పేట, పలమనేరు**

మాజీ వైస్ ఛాన్సలర్ రవ్వా శ్రీహరికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రవ్వా శ్రీహరి పరమపదించడంతో వర్సిటీలో ఆయన చిత్రపటానికి వైస్ ఛాన్సలర్ తుమ్మల రామకష్ణ, రెక్టార్ టి.అనురాధ, రిజిస్ట్రార్ ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం వర్సిటీ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఆయనకు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రామకష్ణ మాట్లాడుతూ మహామహోపాధ్యాయ రవ్వా శ్రీ హరి తెలుగు వారికి గర్వించదగ్గ వారని అన్నారు. ఎక్కడో నల్గొండ ప్రాంతంలో పుట్టి యాదాద్రిలో విద్యాభ్యాసం చేసి ఆ తరువాత హైదరాబాదులో విద్యనభ్యసించి సంస్కృతిలో ఘనాపాటిగా

అనిపించుకున్నారని అన్నారు. టి.అనురాధ మాట్లాడుతూ రవ్వా శ్రీహరిని వర్సిటీలో ఒకటి రెండు సార్లు కలవడం జరిగిందని, ఒక విద్యావేత్త ఉపాధ్యాయ వత్తిని నిరంతరం ఇష్టపడి బాధ్యాతాయుతమైన వైస్ ఛాన్సలర్ పదవిలో ఉన్నా ఉపాధ్యాయ వత్తిపై ఇష్టంతో పాఠాలు చెప్పేవారని అన్నారు. ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహామహోపాధ్యాయ రవ్వా శ్రీహరి ఒట్టి మట్టి బడిలో ఓనమాలు దిద్దుకుని, అపశబ్ద మాలిన్యం సోకని ఒక నిఘంటుకర్త, వ్యాకరణ వ్యాఖ్యాత, అన్నమయ్య పదాలకు పదకోశాలు తయారు చేసిన నిఘంటు నిర్మాణకర్త అని అన్నారు. అనంతరం వర్సిటీలోని అధ్యాపకులు ఆచార్య రవ్వా శ్రీహరితో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. అదేవిధంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

చెరువులకు నీళ్లు మళ్లింపు: ఎంపీపీ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: గానుగచింత ఏటి చెరువు కాలువ నుండి వివిధ గ్రామాలలోని చెరువులకు రూ. 20 కోట్లతో నీళ్లు మళ్లిస్తున్నట్లు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ రెండు సప్లయర్స్ చానల్స్ ద్వారా మోటుమల్లెల, పెద్దమల్లెల, జండ్లవారి పల్లి, బోడిపాటివారి పల్లి, చిచ్చిలవారి పల్లి గ్రామపంచాయతీలకు నీళ్లు మళ్లింపుకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేశారని తెలిపారు. దీనివలన మండలాలలో సాగునీటికి ఎక్కడ ఇబ్బంది ఉండదని అన్నారు. అలాగే నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లను మంత్రి మంజూరు చేశారని తెలిపారు. రాబోవు 30 సంవత్సరాల వరకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉండదన్నారు. అలాగే రూ.35 కోట్లతో బండ్లవంక ప్రాజెక్టు పనులు చురుగ్గా జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఎక్కడ సాగునీటి కొరత ఉండదన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు దేవలపల్లి హరినాథ్ రెడ్డి, ఎంపీడీవో రాజేంద్ర, వైస్ ఎంపీపీ విజయ్ శేఖర్ బాబు, సర్పంచులు దేవలపల్లి నాగిరెడ్డి, సుధారాణి,హేమలత,రమణయ్య,అన్సర్ భాష పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: అన్నిదానాల్లో కన్నా అన్నదానం మిన్న అని మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, పాలసముద్రం మండల తెలుగు రైతు అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, తూగుండ్రం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ నరసింహులు నాయుడు అన్నారు. సోమవారం పాలసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన మండల తెలుగు రైతు అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు కుమారుడు అశ్విన్ 17వ పుట్టినరోజు సందర్భంగా పలువురు టీడీపీ నేతలతో కలిసి అన్న క్యాంటీన్‌లో 172వ రోజు అన్నదాత సుబ్రమణ్యంనాయుడు, టీడీపీ నేతలు కలిసి 150 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ప్రసాద్ నాయుడు, నరసింహులునాయుడు, చంద్రబాబు నాయుడు, అరుల్ నాథన్, గోపి, బుజ్జిబాబు, కమల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లిలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి దళితవాడలో సోమవారం నియో జకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్రమణి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన గడపగడపకు వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన పై, గ్రామాల్లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని ఆయన స్థానికులను కోరారు.

చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: స్థానిక వెలుగు ఆఫీస్‌లో చిరుధాన్యాల వంటల ప్రదర్శన సోమవారం వెలుగు అధికారి కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల చిరుధాన్యాలతో సంఘమిత్రలు వంటకాలు చేసుకొని వచ్చారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ మన ఇంటిలో రోజూ చిరుధాన్యాలతో వంటలు చేసుకుంటే మన ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి నాగరాణి, జడ్పిటిసి సుకుమార్, ఎండిఓ సుధాకర్ రావు, ఎమ్మార్వో పుల్లారెడ్డి, పార్టీ ప్రెసిడెంట్ పద్మనాభ రెడ్డి, వైస్ ఎంపీపీ రమ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

ప్రజాశక్తి-పుంగనూరు: పట్టణానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజా, అశోక్ అన్నారు. స్థానిక ఇందిరా సర్కిల్‌లో సోమవారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత సమస్యలపైనే కాక సమాజంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎప్పుడూ చేపడతామన్నారు. కార్యక్రమంలో బాలాజీ, కష్ణప్ప, నాగరాజు, నరసింహులు, దళిత సంఘం నేతలు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు రూపొందించిన యాప్ నిర్వహణకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, ఇతర సౌకర్యాలు అవసరమైతే యాప్‌లో ఎలా పొందుపరచాలని రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

మేనకోడలి సీమంతంలో మంత్రి ఆర్.కె.రోజా

ప్రజాశక్తి-నగరి: తమిళనాడులోని 'పుట్లూరు అమ్మన్' ఆలయంలో తన మేనకోడలి సీమంతం కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిమంత్రి ఆర్కే రోజా మొక్కు తీర్చుకున్నారు. పిల్లలు లేని వారు తమిళనాడులోని పుట్లూరు అమ్మవారి ఆలయంలో వేడుకొంటే తప్పకుండా పిల్లలు పుడతారన్నది భక్తుల నమ్మకం. అలా మొక్కుకున్న భక్తులు గర్భం దాల్చిన తర్వాత అమ్మవారి సమక్షంలో 'శ్రీమంతం' చేసుకోవడం పరిపాటి. ఇలా మంత్రి ఆర్కేరోజా తన మేనకోడలు గర్భం దాల్చాలని ఆలయంలో మొక్కుకున్నారు. ప్రస్తుతం ఆమె గర్భం దాల్చడంతో అమ్మవారి ఆలయంలో మేనకోడలికి సీమంతం చేసి తన మొక్కు తీర్చుకున్నారు. సంతానప్రాప్తి కలిగించే ఆలయంగా పేరుపొందిన 'పుట్లూరు



అమ్మ' వారి ఆలయానికి మంత్రి సీమంత వేడుకలకు విచ్చేయడం సంతోషదాయకమని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. మంత్రిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి సీమంతం నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రబాబు, లోకేష్‌ల తీరుపై నిరసన

ప్రజాశక్తి-పలమనేరు: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు, లోకేష్‌ల తీరును నిరసిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం సర్కిల్‌లో ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో దళితుల నాయకులతో కలిసి లోకేష్, చంద్రబాబు దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన, ఆశయాలకు అనుగుణంగా దళితులకు మా జగనన్న ప్రభుత్వం అండగా ఉన్నందునే ఈరోజు వారంతా ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో ఐక్యంగా ఉన్న దళితులు, తమ హక్కుల విషయంలో మీ వైఖరి ఏమిటని చంద్రబాబును అడగడం తప్పా? అని కౌన్సిలర్ లు శ్యాం సుందర్ రాజ్, నాగరాజు, జయకుమార్‌లు ప్రశ్నించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి ఛైర్మన్ చెంగారెడ్డి,

వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్‌కెఎస్ జాఫర్, పెద్ద పంజాణి, గంగవరం ఎంపిపి రెడ్డెప్ప, వెంకటరమణ, సర్పంచ్ గోవింద రాజులు, అనిల్ కుమార్, మున స్వామి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు కలిగి ఉండాలి

ప్రజాశక్తి-సోమల: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు పొందేందుకు రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులేనని, జాబ్ కార్డుకు 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవచ్చుని ఎంపీడీవో నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని చాకలి వీధిలో ఉపాధి హామీలో పనులపై కూలీలకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఉపాధి హామీతో సామాజిక, వ్యక్తిగత పనులు నిర్వహించుకునేందుకు జాబ్ కార్డు తప్పనిసరి అని, ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న చిన్న కారు రైతులు మామిడి మొక్కలు పెంచుకునేందుకు అర్హులని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా హౌసింగ్‌లో ఇండ్లు మంజూరై నిర్మాణాలు సాగిస్తున్న వారు జాబ్ కార్డు ఉంటేనే హౌసింగ్ బిల్లులు

మంజూరు అవుతాయని, వందరోజుల పని దినాన్ని కూడా కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో దినకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ అధికారులతో మండల మెజిస్ట్రేట్ కుమారస్వామి, మండలంలోని రెవెన్యూ సమస్యలపై ప్రతి రెవెన్యూ పరిధిలోని సమస్యలపై గ్రామ రెవెన్యూ అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూసర్వే కార్యక్రమంలో భాగంగా రోజూ మూడు రౌండ్లు సర్వే నిర్వహించి 100 సర్వేలను భూమీలో అమర్చే విధంగా పనిచేయాలని సర్వర్ సిబ్బందిని ఆదేశించారు. వీఆర్వోలు స్పందన కార్యక్రమం నుంచి వచ్చిన రెవెన్యూ సమస్యలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని వీఆర్వోలను ఆదేశించారు. గ్రామాల్లో భూ సమస్యలు తలెత్తితే వెంటనే మా దష్టికి తీసుకురావాలని, అంతేకాక భూ సర్వేలో సమస్యలు

తలెత్తకుండా మీరు సర్వేయర్ ముందుకెళ్లి సర్వే చేసిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలుపుతున్నానని తాసిల్దార్ కుమారస్వామి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల మెజిస్ట్రేట్ కుమారస్వామి, వీఆర్వోల మండల అధ్యక్షులు కే గురువి రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్, వెంకటేష్, గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీ సాధిస్తారు !

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ బి సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో ఒక ప్రకటనలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చంద్రబాబును ఓడిస్తామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. జగన్ బొమ్మ పెట్టుకుని గెలిచానని చెప్పుకునే స్వామి, రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 లోక్ సభ

స్థానాలకు టిక్కెట్లు ఇచ్చే చంద్రబాబుకు సవాలు విసరడం విడ్డూరం అన్నారు. 1989 నుంచి వరుసగా ఏడు సార్లు కుప్పంలో గెలిచిన చంద్రబాబు ట్రాక్ రికార్డును బద్దలు కొట్టడం ఖాయమని, ఎనిమిదవ సారి చంద్రబాబును లక్ష ఓట్ల మజారిటీతో గెలిపించాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో జగన్ పులివెందులలో ఓడిపోవడం ఖాయమని, తరువాత ఆయన, ఆయన పార్టీ రాష్ట్రంలో కనిపించదని జోస్యం చెప్పారు.

క్రిస్టియన్ మైనార్టీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఫెడరేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్సీ ఎస్టీ మైనార్టీ క్రిస్టియన్ ఫెడరేషన్ స్థానిక దర్గా సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ రాజమణి పాపయ, కర్ణాటక సెట్ ప్రెసిడెంట్ పీటర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కొత్తగా కమిటీని ఎన్నుకున్నారు. సెట్ ప్రెసిడెంట్ అంబరసన్, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ జస్టిన్ సెకరెట్రీ మగిమధన్ , రమేష్

ప్రసాద్‌లతోపాటు చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ పాండియన్ ఎన్నుకున్నారు. 300 మంది పాస్టర్‌లకు ఏపీఎస్ఆర్‌టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి ఆర్థిక సాయంతో చేతి గడియారాలను పంపిణీ చేశారు.

జగనన్న పాలనకు ప్రజల బ్రహ్మరథం

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమానికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ప్రభుత్వ అధికారులు అన్న నినాదంతో పాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, మాజీ మండల



కన్వీనర్ ధనంజయ వర్మ, ధన్ రాజ్, పురంధర్, పట్నం ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, పయణిరెడ్డి, దామురెడ్డి, ధనశేఖరవర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆగిన బస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: తిరుపతి డిపోకు చెందిన ఆర్టీసీ బస్ పచ్చికాపల్లం కూడలిలో సోమవారం అర్ధాంతరంగా ఆగిపోయింది. దీంతో బస్ కండక్టర్ ప్రయాణికులు, స్థానికుల సహాయంతో బస్‌ను నెట్టడంతో స్టార్ట్ అయ్యింది. ముందుకు సాగింది. ఈ బస్ ఉదయం పళ్లిపట్టు నుంచి విరాటపురం మీదుగా పచ్చికాపల్లంకు చేరుకుని తిరుపతికి ప్రయాణికులను చేరవేస్తుంది. తదుపరి ఓ ట్రిప్పు పెనుమూరు, మరలా సాయంత్రం పచ్చికాపల్లం మీదుగా విరాటపురం పళ్లిపట్టుకు వెళ్లి తిరుపతికి చేరుకోవడం ఈ బస్ దినచర్య. ఈ క్రమంలో ఈ బస్ ఎప్పుడు ఎక్కడ ఆగుతుందో తెలియదు. ఈ బస్‌లో ప్రయాణం ఇలా ఉంటే విధులకు ఎలా వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగులు, తిరుపతి పట్టణానికి వెళ్లే ఉద్యోగులు ఎలా చేరాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రూట్లో మం చి కలెక్షన్ ఉంటుందని, ఇకనైనా సంబంధిత అధికారు లు స్పందించి కండిషన్ ఉన్న బస్సును నడపాలని ప్రజలు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనాల పంపిణీ

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని మత్స్య శాఖ కార్యాలయంలో మత్స్యకారుల సంక్షేమం, మత్స్య రంగ సమగ్ర అభివద్ధికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ద్విచక్ర వాహనాలు, ఐస్‌బాక్స్‌లు లబ్ధిదారులైన మత్స్యకార సోదరులు 6 మందికి ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ పంపిణీ చేశారు.

కరెంటు పెడితే చర్యలు

ప్రజాశక్తి-విజయపురం: పొలాల్లో అడవి పందుల కోసం కరెంటు పెడితే చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. సోమవారం ఎస్ఐ మాట్లాడుతూ రైతులు కొందరు పందుల బెడద నుంచి పంటలను కాపాడాలని విద్యుత్ తీగలు వేలాడ దీస్తున్నారని, ఇది చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలా చేయడంతో మనుషుల ప్రాణాలు పోతున్నాయని, విద్యుత్ తీగలు వేలాడ దీసే వారిపై కేసులు పెడతామన్నారు.

గంగమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-పలమనేరు: ప్రసిద్ధిగాంచిన పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ జాతర ఈనెల 30న జాతర చాటింపు, మే నెల 14,15,16 వ తేదీలలో గంగమ్మ జాతర నిర్వహించనున్నట్లు, అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే వెంకటే గౌడ సోమవారం ఆలయ ఛైర్మన్, డైరెక్టర్లు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పవిత్ర మురళి కష్ణ, గంగమ్మ గుడి ఛైర్మన్ నరేష్ కుమార్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అధిక దిగుబడి డ్రిప్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తక్కువ నీటితో వ్యవసాయంలో అధిక దిగుబడికి డ్రిప్పు విధానంతోనే సాధ్యమవుతుందని ఆ ప్రాజెక్టు ఓఎస్‌డీ సరస్వతి అన్నారు. గంగాధర నెల్లూరు మండలం కలిజవేడు పంచాయతీ బొమ్మవారిపల్లెలో ప్రభుత్వం తరపున డ్రిప్పు పరికరాలను తీసుకున్న రైతు పొలంలో సోమవారం ఓఎస్‌డీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో గత ఏడాది 6681 హెక్టార్లలో 7669 మంది రైతులకు డ్రిప్పు స్పింకర్లు లబ్దిచేకూర్చినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన వారు ఆయా సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ రమణారెడ్డి, ఎంఐఏవో సతీష్, సిగ్నెట్ కంపెనీ ఎంఐఈలు సాయినాథ్ రెడ్డి, జ్యోతి యాదవ్ పాల్గొన్నారు.

వేడుకగా వసంతోత్సవం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలో వెలిసిన శ్రీ స్వయంభేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం వసంతోత్సవం భక్తుల, ప్రజల కోలాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయం ఎదుట పెద్ద మాను నాటి చుట్టూ బురదను ఏర్పాటు చేసి ఆ చెట్టును ఎక్కేందుకు చెట్టు పైనున్న ప్రసాదాలను, నగదును తమ కైవసం చేసుకునేందుకు యువకులు పోటీపడి మానును ఎక్కేందుకు ప్రయత్నించారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-పూతలపట్టు: ద్విచక్ర వాహనాలు దొంగతనంగా తీసుకెళ్తున్న దొంగను అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా... మండలంలోని పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు దొంగిలిస్తున్న తరుణంలో జిల్లా ఎస్పీ, డీఎస్పీ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు ఎస్సై హరిప్రసాద్ ప్రత్యేక బందం ఏర్పాటు చేసి పది రోజులుగా నిగా ఉంచడంతో నెల్లూరుకు చెందిన దొండ్ల సంతోష్ నెల్లూరులో పలు పోలీస్ స్టేషన్లో ద్విచక్ర వాహనాల దొంగతనం కేసుల్లో ముద్దాయిగా ఉన్న అతను రెండు సంవత్సరాల క్రితం బెయిల్ పై బయటకు వచ్చినట్లు తెలిసింది. అతను జిల్లా వదిలి తలదాచుకోవడానికి పూతలపట్టు పరిసర ప్రాంతాల్లో మేస్త్రి పని చేసుకుంటూ రోడ్డుపై ఉంచిన బైకుల దగ్గర ఎవరూ లేని సమయంలో వాటిని దొంగతనం చేస్తూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో అతనిపై గత మూడు రోజులుగా నిఘా ఉంచి పాకాల సమీపంలో అరెస్ట్ చేసి ప్రైమరీ విచారణలో మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి...

ప్రజాశక్తి-గంగవరం: కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కథనం మేరకు వివరాలిలా... బెంగళూరు-చెన్నై రహదారిలోని గంగరాజు పల్లి పంచాయతీ సమీపాన స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక నుంచి ద్విచక్ర వాహనంలో ఆంధ్రకు మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి 96 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలియజేశారు. అతను కర్ణాటక ముల్బాగల్ తాలూకా బోయపల్లికి చెందినవాడని తెలిపారు.

పోలీసుల అదుపులో డ్రైవర్

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని నాలుగవ జాతీయ రహదారి ఉగిని సమీపాన కారు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ డి మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రతాపరెడ్డి తెలియజేశారు. వివరాలు... ఆదివారం సాయంత్రం రహదారిలో ఉళ్లగుంట గ్రామానికి చెందిన హమీద్ (61) నడుచుకుంటూ వెళుతుండగా చెన్నై నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలై పలమనేరు ఆస్పత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హమీద్ చనిపోయాడని గంగవరం ఎస్సై డ్రైవర్‌ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు ఆయన తెలియజేశారు.

అనారోగ్యంతో పాడి ఆవు మృతి

ప్రజాశక్తి-రొంపిచెర్ల: అనారోగ్యంతో పాడావు మతి చెంది లక్ష రూపాయలు నష్టం వాటిల్లిన సంఘటన రొంపిచెర్ల గ్రామ పంచాయతీలోని జంగా నారాయణరెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. రైతు వెంకటరమణారెడ్డి పాడి ఆవు గత 15 రోజులుగా మేత తినకుండా జ్వరంతో పోరాడుతుంది. గతవారం రోజులుగా స్థానిక పశువైద్య అధికారులు చికిత్సలు చేస్తున్న లాభం లేకుండా పోయిందని రైతు వాపోయారు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కోరారు.

తమ్ముడిపై అన్న కుటుంబీకుల దాడి

ప్రజాశక్తి-సోమల: కందూరు పంచాయతీ చొప్పన్న గారి పల్లె గ్రామానికి చెందిన మిట్టపల్లి చలపతి పై అతడి అన్న వెంకట మల్లయ్య కుటుంబ సభ్యులు దాడి చేసిన సంఘటనపై చలపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అన్నదమ్ములు ఇరువురికి భూ సమస్యలు ఉన్నాయని ఈనెల 20వ తేదీ చలపతి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా వెంకట మల్లయ్య, భార్య సుబ్బులమ్మ, కుమార్తె అమ్మణ్ణమ్మ, కుమారుడు రమణ, కుమారుడి భార్య నిర్మల, రమణ కుమార్తెలు అపర్ణ, గాయత్రి లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని అడ్డు వచ్చిన చలపతి భార్యను కూడా కొట్టారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కారుణ్య నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-రొంపిచెర్ల: అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి సుబహాన్ భార్య సాజిదాకు కారుణ్య నియామక పత్రాన్ని జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి సోమవారం అందజేశారు. సుబహాన్ అనారోగ్యంతో 2022వ సంవత్సరం మే నెల 20వ తేదీ మతి చెందారు. అతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారని తమను ఆదుకోవాలని మతిని భార్య సాజిదా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కోరడం జరిగింది. దీనితో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారుణ్య నియామకం క్రింద రొంపిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో అటెండర్ గా ఉద్యోగం కల్పించారు. మతుని భార్య సోమవారం రొంపిచెర్ల గ్రామపంచాయతీలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ఈవో నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: 2022- 23 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఏపి సిఎం కప్ టోర్నమెంట్‌ను 1మే 2023 నుంచి 5మే 2023 వరకు తిరుపతిలో పురుషులు, మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్నామని, ఏపీ సీఎం కప్ టోర్నమెంట్‌కు వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన, రవాణా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఛైర్మన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, తిరుపతి కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్‌వి ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాల, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో కలెక్టర్ మాట్లాడారు. సిఎం కప్ టోర్నమెంట్‌కు 13 ఉమ్మడి జిల్లాల నుంచి పురుషులు 2685 మంది, మహిళలు 2314 మంది వెరసి మొత్తం 4999 మంది క్రీడాకారులు హాజరు అవుతారని, అందులో ప్రతిజిల్లా నుంచి 178 మహిళలు, 179 పురుషులు వెరసి మొత్తం 357 మంది ఉమ్మడి 13 జిల్లాల నుండి హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాటు ఉండాలని అన్నారు. అందుకొరకు సీఈవో సెట్విన్ సమన్వయం చేసుకుని సీఎం కప్ పోటీలకు వచ్చే వారికి సరైన వసతి కల్పించాలని ఆదేశించారు.